# తొలకరి.

గ్రంథకర్తలు.

పింగళి లక్ష్మీకాంతం,

కాటూరి వెంకటేశ్వరరావు

---

బందరు, కృష్ణాస్వదేశీ ముద్రాక్షరశాలయందు

ముద్రితము

1923.

---

కాపీరైటు రిజిష్టరుడు]

[వెల రు 0-8-0.

# సంక్రాంతి.

గీ॥ దినకరుఁడు కాంతుఁడై తోఁచె దినములింత
కుఱుచలయ్యెను జలిగాలిచుఱుకు హెచ్చెఁ
బాలములఁ గేల గుడ్డివెన్నెలలలోనఁ
గుప్పలన్ నూర్చు కాపులు గొంతులెత్తి
పదములఁ బాడఁదొడఁగిరి పచ్చపూల
జనుపచేలకు ముత్యాలసరులుగూర్చి
మిరపపండ్లకుఁ గుంకుమ మెరుపుఁదార్చి
బంతిపూవుల మొగము లల్లంతవిచ్చి
మనగృహమ్ముల ధాన్యసంపదలనిల్పి
సరసురాలైన పుష్యమాసమ్ము వచ్చె

కోడితో మేలుకొని తానమాఁడి నుదుటఁ
దిరుమణియుఁ దిరుచూర్ణముఁ దీర్చిదిద్ది
యొక్క కేలను దంబుఱ నొక్కకేలఁ
జిఱుతలంబూని నున్నని శిరముపైని
తొలఁగకుండ నక్షయపాత్ర నిలిపి మేలు
కొలుపులంబాడి వీధి వీధులనుదిరిగి
యనుపదమ్మను "రంగరంగా" యటంచుఁ
గడపగడపకు నేగి భిక్షమ్ముఁ గొనుచుఁ
జేరవచ్చెను సాతానిజియ్యరడుగొ.

మేలుకొనుమమ్మ నాతల్లి ! మేలుకొనుము
తల్లి వేసినముగ్గు చెదరకమున్నె
గొబ్బిళులు చెల్లితోఁ బెట్టుకొందుగాని
బంతిపూవులు, ముద్దచేమంతిపూలు
చంద్రకాంతమ్ములును, సన్నజాజిపూలు
గోసి యొడినింపుకొని తెచ్చుకొందుగాని !
తల్లిరో ! దొడ్డిలోని సీతాఫలమ్ము
కోసియిచ్చెదరమ్మ కుంకుమముఁ బసపు
గొబ్బెమకలంకరించి మ్రొక్కుదువుగాని,
నిన్ను దీవించు గొబ్బెమ్మ కన్నతల్లి !
తమ్ముడా ! రమ్ము గంగెద్దుదాసుడదుగో;
వెండిబిళ్లల మొలత్రాడు దండకడెము
ముక్కునకుఁ జైడికాడయుఁ మోమునందుఁ
బంగనామమ్ములును, వెంట గంగిరెద్దు,
చేతమునికోల తనపేరు సెప్పుచుండ
నూరినడువీధి నాడుచునుండెరమ్ము
డోళ్లచప్పుళ్ళు, మంగిలికోళ్లపాట
లడర శ్రీరామునకును సీతమ్మనిచ్చి
పెండ్లిఁగావింపుచుండె నా వేడ్కఁ జూచి,
కానుకల నిచ్చిపత్తము కదలిరమ్ము!
"బసవనా ! పాలుద్రావెదో ? ప్రత్తివిత్తు
తేతినెదొ ?" యంచునడిగి గంగెద్దుచేతఁ
తలనుద్రిప్పించు వింతఁ జూతమటురమ్ము !!

# సంక్రాంతి.

అన్నిపండుగులందు ముఖ్యమిదిగాన
నత్తవారింటికేగుమో క్రొత్త పెండ్లి
కొమరుఁడా! యందునీకునెక్కుడు సుఖమ్ము
ముద్దుమరదలునీతోడ ముచ్చటాడు,
వదిన నీతోడమాటికి ఎరుసలాడు,
గఱవుదీరఁగనినుఁగాంచు తెరువులేక
తలుపుచాటుననిలిచి నీ తరుణినిన్ను
నోరచూపులఁజూచి, యుబ్బూపలూచుఁ
జిత్తమును; నిన్నుఁజూచి యాచిగురుఁబోడి
పట్టజాలని సంతోషభరముచేత
నింటమాటికి నటునిటు నేగుచుండి,
ముగ్ధమోహన కళ్యాణమూర్తితోడ
సమయమగునెడ నీకు సాక్షాత్కరించు,
నత్తవారింటి విందులటన్న, భార్య
వాలుఁజూపుకోపులెకాని, వారుపెట్టు
పంచభక్ష్యమ్ము లనుకొని భ్రాంతిపడకు,
మూరివారలు నిన్నతిగారవమున,
మన్ననలు సల్పుదురు, నీదు మామకూడ
నడుగులకు నీకు భృత్యుఁడై మడుగులొత్తు,
నత్తవారింటికేగి రావయ్యనీవు.

వెలమదొరలార! రండు, మీ పెంచినట్టి
గొర్రెపోతులఁదెండు, మీకోడిపుంజు
కాలికిఁ గత్తిఁగట్టి పంతాలుపలికి

పౌరుషముఁ జూపరెండు, పైపంపెములకు
సంచులందెండు, ఋణమిచ్చు సాహుకారి
వెదకఁబంపుఁడు, వడ్డికై వెఱవబోకుఁ
డింటిపేరును నిల్పుటయే ఘనమ్ము;

కుక్కుటమ! నీవు సుకృతివి, కోరియూరిని
బెట్టుకొన్నను జావు లభింప దుత్త
రాయణమ్మున, నీవు సంక్రాంతివేళఁ
గత్తిదెబ్బకు శిరమొగ్గి, కదననిహతు
లైన వీరులకే భోగ్యమై, తదన్య
దుర్లభంబగు దివిజేరుదువుగదన్న!

జమిలిపంబను విను గణాచారికిఁబలెఁ
దొలకరిఁగా మేఘగర్జనములను విను మ
యూరమున కట్లు దేహ ముప్పొంగు నీకుఁ
దోడి కుక్కుటములు కూయుజాడ వినిన.
ఆమనికిఁ గోకిలాంగన యాలరుభాతి,
మైమఱచిపోదు శిరాగమమున నీవు
మాటవెంబడి మాట రామానదేమొ?
పొమ్ము నిలువకు బరిమీద ఱొమ్ము విరిచి
నిలిచి కూయుము, నీమీద బలముఁజూప
పుంజొకటివచ్చు దానితోఁ బోరుచుండు
వేళ, వెనుకంజవైచి నిష్క్రమించినట్టి
వానికపకీర్తిఁదెచ్చి, యవ్వానిచేతఁ
దెబ్బలందిని బ్రతుకకు తివిరి చంపు

# సంక్రాంతి.

టొండె చచ్చుటయొండె చేయుదువుగాక.

విధివశమ్మున మా తెల్గువెలమదొరల
శౌర్యములువచ్చిడాగె, త్వచ్చరణబద్ధ
ఖడ్గప్రతిక్రియం, దీవుగడనచేసి
పంచిపెట్టుము యశము నిల్పించినట్టి
దొరలకున్ కుక్కుటపుఱేఁడ! మఱచినావ
నెఱుఁగుదువో? లేదో? కంఠముఁ దఱుగునట్టి
కత్తి కాలికిఁగలదంచు, నెత్తురట్లు
వఱద లైపాఱుచున్నను, వ్రాలిపోక
మెడనురిక్కించి రివ్వున మీఁదికెగిరి
కంఠమునఁదుదియూపుగలుగుదాకఁ
బోరి మడసెదవో కోడిపుంజుఱేఁడ!

పట్నమున విద్యఁగఱచెడిబాలకుండ!
పొత్తమున, కయ్యవారికి, బెత్తమునకు,
సెలవుదాస్యమ్మునుండి మోక్షమ్మునంది
చిన్ని చెల్లెలికిఁ వన్నె వన్నెగాజు
బొమ్మలఁగొని మీ గ్రామమునకుఁబొమ్ము,
చిన్నిచెల్లెలి ముచ్చటచెయిదములును,
నాటలాడంగ నిను బిల్చునట్టి తమ్ము
గుఱ్ఱవిసివింపులును, నూరి మఱ్ఱినీడ
జరుగు లోకవార్తాప్రశంసలును, వేచి
యుండె నానందవనధి నిన్నోలలార్పఁ
దేజమొదలిచ సీమ సందీప్తి నొసఁగి

బుద్ధికి వికాస ముత్సాహమును ఘటింపఁ
దనివితీరంగ నచట స్వాతంత్ర్యవాయు
వులను బీల్చుము మాపాలమ్మలను దిరిగి
చీకునుం జింత దిగఁద్రావి చిన్నవాఁడ!
జననియును, జన్మభూమియు స్వర్గసుఖముఁ
గ్రిందుపడఁ జేయునన వినుచుందువుగద
బాలుఁడా! చూచిరమ్మ మాపల్లెటూరు:—

బ్రాహ్మణుడ! రమ్మ; మకరసంక్రమణపుణ్య
కాలకూష్మాండదానముల్ గైకొనంగ,
సంతచెప్పు మాయేడు సంక్రాంతిపురుషు
డెక్కివచ్చెడి వాహన మేది? పుణ్య
గేహినీ! పెద్దరథమును, వాహనములు
వాకిటను ముగ్గుపెట్టుము; వేకువనె
కన్నెముత్తైదువలు మేలుకనుడు నేడు,
తలలనంటుకొనుండు, క్రొత్తలుగ వేష
ములను గైసేసికొనుడు; బొమ్మలకలంక
రించి పులగమ్మె వే నివేదించి మీరు
కడుపునిండఁగ దిని యంత కలకలమని
నిలచియుండుడు మీరు వాకిళులయందు
వచ్చునీదారి బలిచక్రవర్తి నేడు
వరముల నొసంగ మీకు నవ్వారిగాఁగ
రండు మాయింటి కీరు పేరంటమునకు
బొమ్మలెత్తును మాపిల్ల యమ్మలార!

## సంక్రాంతి.

ముద్దచేమంతిపూవులు ముడిచినట్టి
జడలతోఁ గ్రొత్తవల్లెతో నడుములఁబడి
చిందులంద్రొక్కు పరికిణీ చెలువుతోడఁ
గాళ్లఁ బారాణి; కాటుకఁ గన్నుఁగవను
దిద్దికొని మురిపెమ్మను ముద్దుఁదోలఁక
నగుమొగమ్ములతోడఁ గన్యకలు నీకు
నర్చలొసఁగఁగ నిలచి రీవరుగునపుడు
వచ్చిపోవమ్మ! మాయింటిపజ్జ కీవు
పరమకళ్యాణి! మాతల్లి! పౌష్యలక్ష్మి!—

## జొన్నచేను.

“ కంకివెడలిన యాలేతకారుజొన్న
చేనుపైఁ బిట్టలందోలు చిన్నవాఁడ
దారిఁబోయెడు వారలఁ బారఁజూచి
విసరుమా! సుంత వడిసెల; వెనుకనదిగో
కంకితినుచున్నయద గోరువంక — ఇంత
యాలసించిన నిలుచునా? చాలదూర
మెగిరిపోయినదప్పుడే — దిగకుమంచె
బెడ్డలను నీవు నేఁ దెచ్చిపెట్టుచుంటి: